నవభూమి
జిల్లా అనుబంధం
17 ఫిబ్రవరి,2025 సోమవారం | పేజీలు:7
www.epaper.navabhoomi.in



## మహాత్మా జ్యోతిరావుపూలే ఆదర్శభావాలను ప్రతిఒక్కరూ

# స్ఫూర్తిగా తీసుకోవాలి

### హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



**నెల్లూరు,ఫిబ్రవరి 16,(నవభూమి)::**మహాత్మా జ్యోతిరావు పూలే ఆదర్శభావాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు.ఆదివారం నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేట పప్పుల వీధిలోని ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు నగరపాలక ఉన్నత పాఠశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆవిష్కరించారు.బండారు ఈశ్వరమ్మ పొదుపు గ్రూపు సౌజన్యంతో జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో ఈ విగ్రహాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ సమాజంలో అసమానతలను రూపుమాపేందుకు కృషి చేసిన మహనీయుడు పూలే అని అన్నారు. విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని వెనుకబడిన వర్గాల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడేందుకు పూలే చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు.తన సతీమణి సావిత్రిబాయికి విద్య నేర్పించి.. ఒక సామాజిక సంఘసంస్కర్తగా తీర్చిదిద్ది.. ఆమె ద్వారా మహిళల్లో విద్య పట్ల చైతన్యాన్ని కలిగించేందుకు పూలే సేవలు చిరస్మరణీయమన్నారు.పూలే దంపతుల విగ్రహాలను ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు.అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తే.. దేశం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు.అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసమే భారత ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ భారత్ లక్ష్యంతో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నట్లు చెప్పారు.బీసీలందరూ కూడా ఐక్యంగా ఉండాలని, జనాభా దామాషా ప్రకారం బీసీలకు ప్రభుత్వాలు



రిజర్వేషన్లు అమలు చేయాలని దత్తాత్రేయ అన్నారు.రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి దేశంలో మొట్టమొదటి విద్యా సంస్థను స్థాపించి మహిళా విద్యకు విశేషంగా కృషి చేశారని చెప్పారు.పూలే దంపతుల సేవలను స్మరించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం కూడా మహిళలకు అన్ని విధాల అండగా ఉంటూ ప్రోత్సహిస్తుందని చెప్పారు.తొలుత హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయకు ఆర్డీఓ అనూష స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్,మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి,స్థానిక ప్రజా ప్రతినిధులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు, పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకుని వచ్చే ప్రయత్నం

# విరమించుకోవాలని నిరసన

◆ ముస్లిం ప్రజా సంఘాల ఐక్యవేదిక




**ఒంగోలు, ఫిబ్రవరి 16 (నవభూమి)** కేంద్ర ప్రభుత్వం మార్చి పదవ తారీఖునుంచి మొదలుకాబోయే పార్లమెంటు సమావేశాలలో వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకుని వచ్చే ప్రయత్నం చేస్తుంది, దీని మీద దేశ వ్యాప్తంగా నిరసనలు వస్తున్నా కూడా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టాన్ని ఆమోదింప చేసుకోవాలనే ప్రయత్నం చేస్తుంది , %చీణూ% లో భాగస్వామ్యం ఉన్న మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం తీసుకు రాబోయే చట్టాన్ని ఆమోదించకూడదని. ముస్లింలకు పెద్దన్నగా ఉంటానని ముఖ్యమంత్రి వర్యులు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకునే సమయం వచ్చిందని ముస్లిం మనోభావాలను గౌరవించి వక్ఫ్ సవరణ బిల్లు ఓటింగ్ లో పాల్గొన్నకుండా వున్నా కూడా బిల్లు పార్లమెంటు లో వీగిపోతుందని ముస్లిం సంఘాలు డిమాండ్ చేస్తూ రేపు ఉదయం (17-2-25)ఒంగోలు పాతమార్కెట్ సెంటర్ లోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరుగుతుంది కావున మీరు తప్పకుండా హాజరు కావాలని కోరుతున్నాం.

## ఉద్యోగం పొందడం అనేది

# ప్రతి ఒక్కరి జీవిత కల






2

## ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్‌కు

# నిత్యారాధన



3

## శివ భక్తులకు శుభవార్త

**కాశినాయన ఫిబ్రవరి 16 (నవభూమి)** మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19 నుండి మార్చి 1 వరకు నిర్వహించనున్నారు. మహా శివరాత్రి సందర్భంగా ప్రముఖమైన శైవ క్షేత్రం శ్రీశైలంకు బద్వేల్ ఆర్టీసీ డిపో వారు ప్రత్యేకమైన బస్సును ఏర్పాటు చెయ్యడం జరుగుతుందన్నారు. బద్వేల్ డిపో నుండి ఈ నెల ఫిబ్రవరి 26 వ తేదీన మధ్యానం 2 , గంటలకు బయలు దేరి సాయంత్రం 7 , గంటలకు శ్రీశైలం చేరనున్నారు. దర్శనం తదనంతరం మరుసటి రోజు 27 వ తేదీన ఉదయం 6, గంటలకు శ్రీశైలంలో బయలు దేరి 11 , గంటలకు బద్వేల్ చేరనున్నారు. ఈ బస్సు,( సూపర్ లక్ జరి ) అని తెలిపారు. ఒక వ్యక్తికి బద్వేల్ నుండి అవుతే 1,050/ రూపాయలు ఒకవేళ పోరుమామిల్ల నుండి అవుతే 1,000/ రూపాయలు టికెట్ అవుతుందని తెలిపారు. పూర్తి వివరాలకు ఏపిఎస్ ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్ సెల్ , 8886090136 , డిపో మేనేజర్ సెల్ , 9959225779 , కో ఆర్డినేటర్ సెల్ , 7337492816 సంప్రదించన్నారు. ప్రతి సీటుకు మొబైల్ చార్జింగ్ యూనిట్ కలదన్నారు. మహా శివరాత్రి సందర్భంగా శివుణ్ణి దర్శించుకుంటే మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం ,అని బద్వేల్ ఆర్టీసీ డిపో మేనేజర్ నిరంజన్ తెలిపారు

## పోరుమామిళ్ల సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ కొండా రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ మ్యాచ్

### పోలీసులు - పాత్రికేయులు మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

### ఉత్కంఠ మ్యాచ్ లో పోలీసుల టీమ్ విజయం



**కాశి నాయన ఫిబ్రవరి 16 (నవభూమి)** పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో ఈరోజు ఉదయం పోలీసు-పాత్రికేయులు మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో పోలీసు టీమ్ జట్టు మెరుగైన ప్రదర్శన చేసి పాత్రికేయుల టీమ్ పై విజయం సాధించారు. టాస్ గెలిచి పోలీస్ టీమ్ సీఐ శ్రీనివాసులు ఫీల్డింగ్ ఎంచుకున్నారు. పాత్రికేయులు బ్యాటింగ్ చేసి 12 ఓవర్లకు మూడు వికెట్లు కోల్పోయి 89 పరుగులు చేశారు .అనంతరం పోలీసు టీమ్ బ్యాటింగ్ చేసి 9 ఓవర్ల లో 8 వికెట్లు కోల్పోయి 91 పరుగులు చేసి విజయం సాధించారు. పాత్రికేయుల టీమ్ మంచి ఆల్రౌండ్ ప్రతిభ కనబరిచి చివరివరకు విజయము కోసం ప్రయత్నం చేశారు.

## నర్సాపురంలో ది పవర్ ఆఫ్ దీవేనకర మినిస్ట్రీ ఆధ్వర్యంలో ఆదివారం ఆరాధన



**దెందులూరు ఫిబ్రవరి 16 (నవభూమి)** ప్రతి ఒక్కరూ కష్టపడి ఎవరికి అన్యాయం చేయకుండా బాధ పెట్టకుండా పొరుగు వారి సొమ్ము ఆశించకుండా దేవునియందు భయభక్తులు కలిగి ఆధ్యాత్మిక చింతనతో మంచి సేవా గుణం కలిగి మంచి జీవనం కొనసాగించాలని నర్సాపూర్ కు చెందిన ది పవర్ ఆఫ్ దీవినకర మినిస్ట్రీ చర్చి ప్రముఖ దైవజనులు ప్రసంగికులు పాస్టర్ పోలగాని విజయ రాజు అన్నారు. ఆదివారం నర్సాపూర్ లోని చర్చిలో పాస్టర్ విజయరాజు ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక ఆరాధన కార్యక్రమాన్ని గ్రామస్తులు సంఘస్తులు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున ఈ ఆరాధన కార్యక్రమంలో పాల్గొన్నారు

### ఉద్యోగం పొందడం అనేది

# ప్రతి ఒక్కరి జీవిత కల

- మీ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోండి
- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి
- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన
- పుట్ట పర్తిలో నిర్వహించిన జాబ్ మేళాకు హాజరైన 1600 మందికి పైగా అభ్యర్థులు
- ఈ ఇంటర్వ్యూలు నిర్వహించిన 60 ప్రముఖ కంపెనీలు





**అనంతపురం ఫిబ్రవరి16 నవభూమి** జీవితంలో ప్రతి మనిషి తొలి ఉద్యోగం పొందడమనేది ఒక గొప్ప అనుభూతిగా మిగిలిపోతుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.పుట్టపర్తి మండలం జగరాజుపల్లి మంగళకర డిగ్రీ కళాశాల లో ఆదివారం పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల వారి సౌజన్యంతో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. జాబ్ మేళాకు ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ డి.ఎస్.పి విజయ్ కుమార్ పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి మంగళకర కళాశాలల సీఈవో బిందుజ చైర్మన్ సురేష్ ప్రిన్సిపల్ రమేష్ బాబు, జయచంద్రారెడ్డి హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే చే జ్యోతి ప్రజ్వలన గావించారు. జాబ్ మేళాకు పుట్టపర్తి నియోజకవర్గంలోని సుమారు 1600 మందికిపైగా నిరుద్యోగ అభ్యర్థులు హాజరయ్యారు సుమారు 60 ప్రముఖ కంపెనీలు టెక్ మహీంద్రా, విప్రో ,అరవిందో ,నోకియా, పేటీఎం ,ఫోన్ పే ,ఎయిర్టెల్ ,ఐసిఐసిఐ ,జిఎంఆర్ ,జిజే సొల్యూషన్స్ ,హీరో కంపెనీతో పాటు ఇతర ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కష్టపడి చదవడం ఎంత ముఖ్యమో జీవితంలో ఉద్యోగం పొందడం కూడా అంతే ముఖ్యం అన్నారు. ప్రతి మనిషి తొలి ఉద్యోగం పొందడం జీవితంలో మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోతుందని అన్నారు. ఎన్నికల ముందు టీడీపీ ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మన విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఐదేళ్లలో టుమారో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో తాను స్వయంగా పుట్టపర్తి నియోజకవర్గ నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఏటా మెగా జాబ్ మేళా నిర్వహించి వివిధ కంపెనీల్లో ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అందుకే మన పుట్టపర్తి నియోజకవర్గంలో ఉన్న ప్రతిభావంతులకు ఉద్యోగాలు కల్పించేందుకు సుమారు 60 కంపెనీలు ముందుకు వచ్చాయని ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. భవిష్యత్తులో మన ఆంధ్రప్రదేశ్ ఐటి రంగంలోనే కాకుండా ఏఐ రంగంలో దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. అలాంటి నమ్మకం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఉన్నారనే విశ్వాసం రాష్ట్ర ప్రజానీకానికి ఉందన్నారు. వైజాగ్ మరో ఆర్థిక రాజధాని కాకుండా ఐటీ కేంద్రంగా భవిష్యత్ లో నిలుస్తుందని పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉద్యోగం పొంది తమ కలలను సాకారం చేసుకోవాలని నిరుద్యోగులను కోరారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఎంతో డైనమిక్ యువ ఎమ్మెల్యే అని ఆమె హయాంలో నియోజకవర్గంలో ప్రజలకు సంక్షేమం ,అభివృద్ధి, కార్యక్రమాలు చేస్తూ ఇలా ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తో కంపెనీలతో మాట్లాడి వేలాదిమందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయనే నమ్మకం తమకు ఉందన్నారు. నియోజకవర్గ నిరుద్యోగ అభ్యర్థులకు ఉపాధి కల్పన ధ్యేయంగా పనిచేస్తున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అభినందించారు.ఆర్టీవో సువర్ణ మాట్లాడుతూ, తను సామాన్య కుటుంబం నుంచి ఆర్డిఓ స్థాయికి వచ్చానంటే ప్రధాన కారణం చదివే అన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి మంచి ఉద్యోగాన్ని పొందడం జీవిత ఆశయం అన్నారు. మన నియోజకవర్గంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కు భారీగా తరలివచ్చిన నిరుద్యోగులకు ప్రముఖ కంపెనీలు మన ప్రాంతానికి వచ్చి ఉద్యోగాలు అవకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు.అందుకు మన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారికి,ఇక్కడికి విచ్చేసిన 60 కంపెనీల యాజమాన్య ప్రతినిధులకు ఆర్డీఓ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.డి.ఎస్.పి విజయ్ కుమార్ మాట్లాడుతూ, నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగము జీవితంలో బంగారు భవిష్యత్తు నిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి అవకాశాలను సద్వినియం చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు.పుట్టపర్తిలో పలు వివాహాలకుమాజీ మంత్రి డాక్టర్ పల్లె, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో ఆదివారం జరిగిన పలు వివాహాలకు గృహప్రవేశానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు.పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగిన టీడీపీ మాజీ కౌన్సిలర్ చెన్న కృష్ణమ్మ కుమారుడు సాయి మోహన్ వెడ్స్ సరిత వివాహానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి చీరను వారికి బహుకరించారు. అదేవిధంగా పుట్టపర్తి మున్సిపాలిటీలో కూటమి పార్టీ కుటుంబ సభ్యుడు గృహప్రవేశానికి మాజీ మంత్రి హాజరయ్యారు నూతన గృహప్రవేశానికి విచ్చేసిన వారందరినీ మాజీ మంత్రి ఆప్యాయంగా పలకరించారు. నూతన గృహప్రవేశ సందర్భంగా వేద పండితులు అందించిన అక్షింతలను స్వామివారికి సమర్పించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. పుట్టపర్తి మండలం జగరాజు పల్లి వద్ద శ్రీనివాస గార్డెన్ కెసిఆర్ గ్రాండ్ లో నిర్వహించిన మెగావత్ వారి పెళ్లి సందడి కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు నూతన వధూవరులు వర్షిని వెడ్స్ బాలాజీ నాయక్ ను మాజీ మంత్రి ఎమ్మెల్యే అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సామకూటి ఆదినారాయణ , టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు ,మండల కన్వీనర్ విజయ్ కుమార్ మాజీ జెడ్పిటిసి శ్రీ రామ్ నాయక్, ప్రభుత్వ డాక్టర్ రామస్వామి నాయక్ బిహెచ్ఇఎల్ టిజియం గోపాల్ నాయక్ తో పాటు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన

**దెందులూరు ఫిబ్రవరి 16:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ఏలూరు జిల్లాలోని, వట్లూరు గురుకుల పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ దాసరి మేరీ ఝాన్సీ రాణి , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులకు పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమం , వివిధ పోటీలు నిర్వహించారు. గ్రీన్ అంబాసిడర్స్ ఎంపిక, చెత్తను తడి చెత్త,పొడి చెత్త, హానికర వ్యర్థాలు గా వేరు చేయడం, నీటి వాడకం, వృధాను నివారించడం, కళాశాల ప్రాంగణం శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అనంతరం వివిధ రకాల మొక్కలను నాటారు. కళాశాల ను ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, మరిన్ని మొక్కలు నాటాలని, పచ్చదనం, పరిశుభ్రత, ఆరోగ్యం ఈ మూడు సూత్రాలను పాటించాలని విద్యార్థులందరూ ప్రతిజ్ఞ చేశారు.



## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

### దెందులూరు నియోజకవర్గం లోని పెదవేగి మండలంలో ఎన్నికల ఎమ్మెల్సీ ప్రచారం







**దెందులూరు ఫిబ్రవరి 16** గ్రాడ్యుయేట్లు అంతా తమ తొలి ప్రాధాన్యత ఓటును కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి లిపేరాబత్తుల రాజశేఖరంలికి వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ . జనసేన పార్టీ దెందులూరు నియోజకవర్గ ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషు. దెందులూరు నియోజకవర్గం మహిళా నాయకురాలు కొఠారు లక్ష్మి లతో కలిసి ప్రచారం దెందులూరు ఎమ్మెల్యే ప్రభాకర్ నిర్వహించారు. ఈ ప్రచారంలో పాల్గొన్న దెందులూరు నియోజకవర్గ జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు జనసేన,టిడిపి,బిజెపి మరియు కూటమి నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆదివారం శ్రీ పాటిమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన దేవస్థానం చైర్మన్ దంపతులు

### యలమర్తి శ్రీనివాస్ హేమలత



**దెందులూరు ఫిబ్రవరి 16** మండలంలోని చల్ల చింతలపూడి–తిమ్మన్నగూడెం గ్రామాల మధ్యన వెలసిన పెరుగుగూడెం గ్రామానికి చెందిన యలమర్తి వారి ఆడపడుచు గ్రామ దేవత శ్రీ పాటెమ్మ పేరంటాలమ్మ తల్లి అమ్మవారికి ఆదివారం శ్రీ పాటిమ్మ పేరంటాలమ్మ తల్లి అమ్మవారి దేవస్థానం చైర్మన్. మరియు పెరుగు గూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి శ్రీనివాసరావు హేమలత దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆదివారం కావడంతో భక్తులు శ్రీ పాటిమ్మ తల్లి అమ్మవారిని పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. గ్రామంలోని ప్రజలందరూ పాడిపంటలతో సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండేలా చూడు తల్లి అని అమ్మవారిని ఆలయ కమిటీ చైర్మన్ దంపతులు కోరుకున్నారు



# ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్‌కు నిత్యారాధన

- కుందుర్పిలో నిత్యం పూజలు, హారతి, నైవేద్యం
- కుందుర్పి ప్రజల సహకారంతో ఏర్పాటైన ఫెర్రర్ గుడి
- అనంత పేద ప్రజల ఆరాధ్య దైవం విన్సెంట్
- ధ్యాన మందిరంలో దీపారాధన భజనలు






**అనంతపురం బ్యూరో ఫిబ్రవరి 16 నవభూమి** పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పరితపించిన మహానుభావుడు డాక్టర్ విన్సెంట్ ఫెర్రర్. స్పెయిన్ దేశంలో 9 తేదీ ఏప్రిల్ నెల 1920లో స్పెయిన్ దేశంలో జన్మించారు. పదహారేళ్లలో సైనికుడిగా పనిచేశారు. అనంతరం భారతదేశంలో పర్యటించారు. మహారాష్ట్రలో కొన్నేళ్లపాటు సేవా కార్యక్రమాలు అందించిన విన్సెంట్ ఫెర్రర్ అనంతపురం జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను గమనించి 1969 సంవత్సరంలో ఆర్డిటి సంస్థను ఏర్పాటు చేశారు. అనంతపూర్ జిల్లాలో తీవ్ర దుర్భిక్షంతో ప్రజలు సతమతమవుతున్న సమయంలో ప్రతి గ్రామంలో పర్యటించి పేద ప్రజల అభ్యున్నతి కోసం పరితపించారు. కరువు కాటకాలతో వర్షాలు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించారు. ప్రజలకు అవసరమైన ఆహారం, గృహాలు , తాగునీటి వసతి కల్పించారు, ముఖ్యంగా పేద, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారు. కరువును నివారించాలనే సంకల్పంతో సుస్థిర వ్యవసాయం కోసం అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. భూగర్భ జలాలు పెరుగుదల కోసం ఎన్నో వాటర్ షెడ్లను ఏర్పాటు చేశారు. జిల్లాలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ఇబ్బంది పడుతున్న నిరుద్యోగులకు ప్రత్యేక శిక్షణలు ఇచ్చి వారి సొంత ప్రాంతాల్లోనే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారు. అలాగే పేద రోగులకు మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో జిల్లాలో బత్తలపల్లి, కళ్యాణ దుర్గం, కనేకల్లు వివిధ ప్రాంతాల్లో ఆర్డిటి సమస్త సహకారంతో ఆరోగ్య కేంద్రాలను నిర్మించారు. అనంతపురం కరువు పరిస్థితులను మార్చేందుకు అనేక కార్యక్రమాలు విన్సెంట్ ఫెర్రర్ చేపట్టారు. అనంత కరువును పారదోలడానికి విన్సెంట్ ఫెర్రర్ అనే ఫెర్రర్ లు 1969 నుంచి అనంతపురం జిల్లాలోని నివసిస్తూ కరువు ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. జీవిత చరమాంకం వరకు పేదల కోసం పరితపించిన మహనీయులు విన్సెంట్ ఫెర్రర్ అని చెప్పవచ్చు. ప్రజాసేవ చేస్తూనే తుది శ్వాసను కూడా విన్సెంట్ ఫెర్రర్ ఇక్కడే విడిచారు. 19 తేదీ జూన్ నెల 2009న ఆయన దివికే గారు. లక్షల ప్రజల అభిమానం పొందిన ఏకైక వ్యక్తి విన్సెంట్ ఫెర్రర్ చెప్పవచ్చు. అనంతపురం జిల్లాలోని కళ్యాణ దుర్గం నియోజకవర్గం కుందుర్పి గ్రామంలో విన్సెంట్ ఫెర్రర్ గ్రామస్తుల సహకారంతో ఊరి మధ్యలో దేవాలయాన్ని నిర్మించారు. గ్రామస్తులంతా శ్రమదానంతో గుడిని నిర్మించారు. కుందుర్పి గ్రామస్తులు విరాళాలు సేకరించి జైపూర్ లో విన్సెంట్ విగ్రహాన్ని తెప్పించి గుడిలో ఏర్పాటుచేసి నిత్యం పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు పూజలు నిర్వహించి హారతి, నైవేద్యం అందిస్తున్నారు. అలాగే





సాయంకాలం ఆరు నుంచి రాత్రి 8 గంటల వరకు పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే అక్కడ ఏర్పాటుచేసిన ధ్యాన మందిరంలో దీపారాధన, భజనలు చేస్తున్నారు. ప్రతి గురువారం, ప్రతి ఆదివారం భజనలతో పాటు ధ్యానం చేస్తున్నారు. విన్సెంట్ ఫెర్రర్ చేసిన సేవలు గురించి గుర్తు చేసుకుని ప్రార్థనలు చేస్తుంటారు. విన్సెంట్ ఫెర్రర్ దేవాలయాన్ని చూడడానికి అనంతపురం జిల్లా నే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి ఇతర దేశాల నుంచి ప్రజలు వచ్చి ప్రత్యేక పూజలు చేస్తుంటారు. అనంతపురం జిల్లాకు వచ్చే విదేశీయులు కచ్చితంగా కుందుర్పికి వెళ్లి ప్రార్థనలు నిర్వహిస్తూ విన్సెంట్ ఆశీస్సులను పొందుతున్నారు. అనంత ప్రజల ఆరాధ్య దైవంగా విన్సెంట్ ఫెర్రర్ నిలిచారు. నిత్యం ప్రజలచేత పూజలు అందుకుంటూ గొప్ప మహానుభావుడుగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ముద్ర వేసుకున్న ఏకైక వ్యక్తి విన్సెంట్ ఫెర్రర్ అని పలువురు కొనియాడుతున్నారు. అనంతపురం జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాలోనూ ఇతర రాష్ట్రాల్లోనూ ఆర్డిటి సంస్థ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తోంది. విన్సెంట్ ఫెర్రర్ జయంతిని, వర్ధంతిని అనంతపురం జిల్లా ప్రజలు ప్రతి ఏటా ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు.

# కంటి చూపు లేకుంటే జీవితం అంధకారమే


డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు

**అనంతపురం ఫిబ్రవరి 16 నవభూమి** ఉచిత కంటి ఆపరేషన్లు. మెగా వైద్య శిబిరం' ఆదివారం˘ వాసవి. కళ్యాణ మండపం నందు జరగినది. ప్రభుత్వ ఆయూష్ వైద్యాధికారి, . లయన్స్. క్లబ్ వ్యవస్థాపక. అధ్యక్షుడు. డాక్టర్, నల్ల పాటి, తిరుపతి నాయుడు,శంకర్, కంటి ఆస్పత్రి.(బెంగులూరు.) . కంటి వైద్య. నిపునురాలు డాక్టర్, నేహా, కంటి సంరక్షణ కొరకు ముందు జాగ్రత్తలు, నివారణ,చర్యలు గురించి తెలియజేశారు. బ్యాక్టీరియ . వైరస్, ఫంగస్ , సూక్ష్మ. క్రిములు: నుంచి. కళ్లను. రక్షించుకోమన్నారు. కళ్లు . మన శరీరంతో. చాలా. సున్నితమైన అవయవాలు. వాటిని సంరక్షించుకోవాలన్నారు. కళ్లు దేవుడు య్యొక్క అత్యంత విలువైన బహుమతి అన్నారు. ఈ అంధమైన ప్రపంచాన్ని.చూపించే అవయవాలు కళ్ళు అన్నారు. కంటి వైద్య నిపుణురాలు. డాక్టర్, నేహా, కంటి. చూపు మంధగించిన,250 మందికి కంటిపరీక్షలు నిర్వహించి. వారిలో. 68 మందిని కంటి ఆపరేషన్ కొరకు రెఫర్ చేశారు. పామిడి లయన్స్. క్లబ్ అధ్యక్షుడు. రఘువీర్ అన్నదాన. కార్యక్రమాన్ని నిర్వహి%వా%చారు. ఈవైద్య శిబిరం నందు లయన్స్. క్లబ్. అధ్యక్షుడు. రఘువీర్. ఉపాధ్యక్షుడు. పత్ర. శ్రీనివాసులు. ప్రధానకార్యదర్శి . పీ శే జయరాం రావ్. కోషాధికారి. షేఖ్షా వలి. డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్స్. డాక్టర్, శాంతిప్రియ మరియు డాక్టర్ . మురళీ కృష్ణ ఆర్గ నైజింగ్, సెక్రెటరీ. రోషన్ జిమీర్. లయన్స్. క్లబ్. డైరెక్టర్స్. ఆర్ ఎం పీ డాక్టర్ గంగశేఖర్ ,ప్రసాద్ , ఆర్గనైజింగ్. మేనేజర్. శివప్రకాష్. లక్ష్మి హాస్పిటల్ సిబంది మరియు బెంగళూర్ శంకర్.కంటి, ఆసుత్రి సిబంది పాల్గొన్నారు.

# దెందులూరు మండలం భాజపా మండల అధ్యక్షులుగా చీకటి లక్ష్మీ ప్రసన్న

**నూతన భాజపాధ్యక్షురాలుగా చీకటి లక్ష్మీ ప్రసన్న**






**దెందులూరు ఫిబ్రవరి 16 నవభూమి** భారతీయ జనతా పార్టీ దెందులూరు మండలం నూతన అధ్యక్షురాలుగా చల్ల చింతలపూడి శివారు కొత్త కమ్మవారి గూడెం గ్రామానికి చెందిన చీకటి ప్రభు సతీమణి భాజపా మహిళా నాయకురాలు చీకటి లక్ష్మీప్రసన్నను దెందులూరు మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలుగా ఎన్నుకోవడం జరిగిందని భారతీయ జనతా పార్టీ దెందులూరు అసెంబ్లీ నియోజవర్గ కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా చైతన్య కృష్ణ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అభివృద్ధి సంక్షేమానికి కూటమి లక్ష్యాలకు అనగుణంగా నూతన మండల అధ్యక్షురాలు అందరినీ కలుపుకుని మండలంలో భాజపా మరింత బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా భార్యాభ జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్ భాజపా రాష్ట్ర కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయచౌదరితో పాటు పలువురు భాజపా నాయకులు దెందులూరు మండల అధ్యక్షురాలుగా నూతనంగా ఎంపికైన చీకటి లక్ష్మీ ప్రసన్న సందర్భంగా ఆమెను అభినందించారు

## అయ్యప్ప రాజు గూడెంలో గంగానమ్మకు పూజలు

**దెందులూరు ఫిబ్రవరి 16** లింగపాలెం మండలం అయ్యప్పరాజు గూడెం గ్రామంలోని కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా చల్లని తల్లిగా పేరుపొందిన గ్రామ దేవత గంగానమ్మ తల్లికి అయ్యప్ప రాజు గూడెం గ్రామానికి చెందిన గ్రామ ప్రముఖులు బొర్రా నాగభూషణం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో ప్రజలందరూ చల్లగా ఉండాలని రైతులు పాడిపంటలతో సుఖసంతోషాలతో చల్లగా ఉండేలా చూడమని గంగానమ్మను నాగభూషణం కోరుకున్నారు



## లైనింగ్ పనులు మొదలు పెడితే

# విధ్వంసాలు చూస్తారు

- ఇది హెచ్చరిక కాదు... ఇది చివరి అల్టిమేటం
- అన్నదాతను కష్టపెట్టే విధానాలను మానుకోండి
- మీ అవినీతిని ప్రజల్లో ఎండగడతాం
- వైసిపి నేత రాప్తాడు మాజీ ఎమ్మెల్యేతోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



**అనంతపురం ఫిబ్రవరి 16 నవభూమి** హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు మొదలు పెడితే రైతుల నుంచి విధ్వంసాలు చూస్తారని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హెచ్చరించారు. ఇది హెచ్చరిక కాదు చివరి అల్టిమేటం. ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు జరగనీయం, అన్నదాతను కష్టపెట్టే విధానాలను మానుకోండి. మొండివైఖరితో పనులు చేయాలని చూస్తే ఎక్కడికక్కడ అడ్డుకుని తీరుతాం. రైతుల తరుపున అల్టిమేటం జారీ చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆదివారం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... హంద్రీ నీ వా కాలువ పనులు రద్దు చేయకుండా కొనసాగించే ప్రయత్నాలు చేస్తున్నారు. కాలువ మీద కాంట్రాక్టర్ల సంచారం మొదలైంది. యంత్రాలను తరలించే కార్యక్రమాలు మొదలుపెడుతున్నారు. టెండర్లు పూర్తయ్యాయి. పనులు చేయాలనే మొండి వైఖరితో ప్రభుత్వం ముందుకెళ్తోంది. హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు పూర్తి చేస్తే కాలువకు దిగువునున్న 20 కిలోమీటర్ల వరకు భూగర్భ జలాలు అడుగంటి పచ్చని పొలాలు బీళ్లుగా మారతాయి. రైతులు వలసలు పోతారు. ఫ్యాక్షనిస్టులను ఆశ్రయించి తర్వాత మళ్లీ ఫ్యాక్షన్ మొదలయ్యే ప్రమాదముంది. గత కొన్నేళ్లుగా ప్రశాంతంగా ఉన్న రాప్తాడు నియోజకవర్గాన్ని మళ్లీ ఫ్యాక్షన్ కోరల్లోకి పంపాలని ఉంటే లైనింగ్ పనులు చేయండి. నియోజకవర్గంలోని రైతులను వలసలబాట పట్టించాలని ఉంటే పనులు చేయండి. ఈ ప్రాంతం ఎడారిగా కావాలంటే పనులు చేయండి. చంద్రబాబు ప్రభుత్వానికి, పరిటాల సునీతకు అల్టిమేటం ఇస్తున్నాం. లైనింగ్ పనులు రద్దు పరచాలి. లేదా రైతుల వ్యతిరేకతను చవిచూడాలి. లైనింగ్ పనులను వ్యతిరేకిస్తున్న రైతులు గ్రామాల్లోకి రావాలంటూ తమను ఆహ్వానిస్తున్నారు. అనుమతుల కోసం పోలీసులను ఆశ్రయిస్తుందటే వారు బుట్టదాఖలు చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. పరిటాల సునీత పేరూరు డ్యాంకు నీళ్లు ఇవ్వలేకపోయింది. పైసా ఖర్చు లేకుండా ఇచ్చే అవకాశం ఉన్నా కూడా ఇవ్వలేకపోయింది. కమీషన్లకు ఆశ పడి రాప్తాడు నియోజకవర్గాన్ని శాశ్వతంగా ఎడారిగా మార్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇది నీకు తగదు. వెంటనే లైనింగ్ పనులు ఆపండి. సభలకు అనుమతులు ఇవ్వకపోతే పాదయాత్రలు చేస్తాం. ఆత్మకూరు మండలం సింగంపల్లి నుంచి మొదలుపెట్టి ఆత్మకూరు, రాప్తాడు, కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల వరకు వేలాదిమంది రైతులతో పాదయాత్రలు చేస్తాం. మీ అవినీతిని ప్రజల్లో ఎండగడతాం%ఔ%మీ ఎస్‌కేసి కంపెని రాప్తాడు నియోజకవర్గంలో 33 రోడ్ల పనులను దక్కించుకుని తమకు రేటు గిట్టుబాటు కాలేదంటూ టెండర్‌ను రద్దు పరుచుకున్న వైనాన్ని ప్రజలకు తెలియజేస్తాం. 2017లో మీ ప్రభుత్వంలో దక్కించుకున్న ఈ పనులను ఎందుకు చేయలేదు. ఈరోజు మళ్లీ మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత నామమాత్రంగా నాలుగు రోడ్లు వేశారు. రోడ్డు నిర్మాణాలు, ఇళ్ల నిర్మాణాల్లో కమీషన్లు ఆశించి అడ్డుకున్న వైనాన్ని ప్రజలకు తెలియజేస్తాం. మీ అవినీతి బట్టబయలు చేస్తాం%ఔ%ఈరోజు రైతుల గోడును పట్టించుకునేనాథుడు లేదు. రైతు భరోసా ఇవ్వడం లేదు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించే పరిస్థితి లేదు. నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయడం లేదు. ఇన్సూరెన్స్ కట్టడం లేదు. ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వడం లేదు. పంటల బీమా ఇచ్చే పరిస్థితి లేదు. వ్యవసాయం దండుగ అన్న మీ నినాదాన్నే అమలు చేస్తున్నారు 40 టిఎంసిల హంద్రినివా కాలువను 5 టిఎంసిలకు కుదించిన చంద్రబాబు...ఈరోజు 6 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే హంద్రినివా కాలువను కేవలం 300 చెరువులకు నీళ్లిచ్చే కాలువగా మాత్రమే మారుస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా పాదయాత్ర చేయనున్నాం. పోలీసు అధికారులు ఇవ్వకపోతే కోర్టును ఆశ్రయించి అనుమతులు తీసుకుంటాం. పాదయాత్రలో మీ డొల్లతనాన్ని బయట పెడతాం అని హెచ్చరించారు.

# గుర్తింపు సంఖ్య ఉంటేనే పథకాలు

- భూమిఉన్న ప్రతిరైతు నమోదుచేసుకోవాలి వరికుంట్ల ఉద్యానసహాయకులు
- అన్నదాతలకు ఆధార్ తరహాలో కేటాయింపు
- రైతు సేవకేంద్రంలో నమోదు

**కాశినాయన , ఫిబ్రవరి 15 (నవభూమి) : -** రైతులకు మరిన్ని సేవలు అందించడానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆధార్ తరహా ప్రతి రైతుకు 13 సంఖ్యలతో కూడిన విశిష్ట గుర్తింపు (యునిక్ కోడ్ ) కేటాయించాలని నిర్ణయించింది. ఇది నమోదైన వారికే కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అందునున్నాయి. ఇప్పటికే రైతు సేవాకేంద్రంలో ఈ ప్రక్రియ ప్రారంభం అవుతున్నదని వరి కుంట్ల గ్రామ వ్యవసాయ సహాయకులు బరక్ తుల్లా ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమము ముఖ్య ఉద్దేశమన్నారు . ఇది వ్యవసాయ రైతు మంత్రిత్వ శాఖ చేపడుతున్న బ్రహత్తర కార్యక్రమము అన్నారు . రైతు గుర్తిపు సంఖ్య నమోదు పక్రియ ముఖ్యాంశాలు తెలుపుతు రైతు సంఖ్య రిజిస్ట పోర్టల్ లో నమోదు చేసిన తరువాత భూమి గల ప్రతి రైతులకు కేటాయించే బడే ప్రత్యేక గుర్తిపు సంఖ్య అన్నారు . దీంతో రైతులకు చేకూరే ప్రయోజనాలు అర్హులైన భూమి గల రైతులు , గుర్తించడంలో తోడ్పడి వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీ పథకాలు , పంటల బీమా , వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుందన్నారు. అలాగే భూఆధారిత పథకాలైన పీయం కిసాన్ చెల్లిపులు , అన్నదాత సుఖీభవ , పంటల బీమా , పంటల రుణాలపై వడ్డీ రాయితీ , రాహితిపై వ్యవసాయ యంత్ర పరికరాలు , రాహితిపై సూక్ష్మ పోషకాలు , సుక్ష్మ సేద్యం పై రాయితీ పంట రుణాలు , పెట్టుబడి సహాయం తదితర పథకాలు , నేరుగా పొందే వీలు కలుగుతుందన్నారు. నీటి పారుదల తెగుళ్ళు నియంత్రణ వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పతుం దన్నారు. పూర్తి వివరాలకు 7013194142 కు సంప్రదించాలని కోరారు.



ప్రస్తుతం రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతులకు ఈ పక్రీయ కొనసాగుతుందన్నారు. త్వరలో కౌలు రైతులకు భూమి లేని వ్యవసాయ కూలీలు , ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తులలో ఉన్న వారికి ఇది వర్తిస్తుందన్నారు.నమోదు కొరకు కావాల్సిన పత్రాలు 1). పట్టాదారు పాసు పుస్తకము 2). 1 బీ 3). ఆధార్ కార్డు నెంబర్ 4). సెల్ ఇవి తప్పుని సరిగ్గా తెచ్చుకొని రైతు సేవ సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలన్నారు

## ఏఎస్ఆర్ వాలీబాల్ టోర్నమెంట్ బ్రోచర్‌ను ఆవిష్కరించిన అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు



**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం మండలం,గొల్లవిల్లిలో గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవ శుభ సందర్భంగా ఈ నెల 26 27 28 మార్చ్ 1 తేదీన జరుగు అరిగెల శ్రీ రంగయ్య నేషనల్ లెవెల్ వాలీబాల్ టోర్నమెంట్ ఆదివారం బ్రోచర్ ను ఆవిష్కరించిన టోర్నమెంట్ గౌరవ అధ్యక్షులు శాసనసభ్యులు అయితాబత్తులఆనందరావు,ఆయన మాట్లాడుతూ చాలా పకృతమైన వాతావరణంలో ఈ టోర్నమెంట్ జరుగుతున్నందుకు, ఆనందంగాఉంది అన్నారు ఈ టోర్నమెంట్ నాలుగు రోజులు పాటు రాష్ట్ర నలుమూలల నుంచి ప్రేక్షకులు ఇచ్చేస్తున్నారని గొల్లవిల్లి గ్రామం అంటే క్రీడా రంగానికి మారు పేరు అని ఎమ్మెల్యే ఆనందరావు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ అధ్యక్షులు దేశం శెట్టి లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు అరిగేల నానాజీ, టోర్నమెంట్ సెక్రెటరీ మద్దింశెట్టి సురేష్, మాజీ అమలాపురం జెడ్పిటిసి అధికారి జయ వెంకటలక్ష్మి, సన్నవిల్లి సర్పంచ్ చిక్కం జంగమయ్య( పెదబాబు) జనసేన నాయకులు గని శెట్టి జోగిరాజు, రైతు నాయకులు పెమ్మిరెడ్డి సత్యనారాయణ, ఉండ్రు సుబ్బారావు (రాజబాబు) వాలీబాల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పిఈటి గొల్లకోటి పనింద్ర కుమార్ ,గ్రామ కమిటీ అధ్యక్షులు చీకట్లఏసు, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది నాగరాజు, ఉప్పలగుప్తం గ్రామ కమిటీ చిక్కం కాసు తదితరులు పాల్గొన్నారు

## పోతునూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**దెందులూరు ఫిబ్రవరి 16** ఒకే చోట చదువుకున్న విద్యార్థులందరూ 25 సంవత్సరాల తర్వాత దెందులూరు మండలం పోతునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. దెందులూరు మండలం పోతునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1999 2000 సంవత్సరంలో పదో తరగతి చదివిన బ్యాచ్ పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు కలిసి పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి వారి స్కూల్ రోజుల్లో గడిపిన క్షణాలను నెరవేసుకున్నారు

## వాల్మీకుల ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం ఫిబ్రవరి 16 నవభూమి** కర్నూలు జిల్లా లోని బి క్యాంప్ ఎదురుగా ఉన్న సూరజ్ గ్రాండ్ హొటల్ నందు ఏపీ వాల్మీకి న్యాయవాదుల సంఘం కర్నూలు వారు నిర్వహించిన ఏపీ వాల్మీకి న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం , వాల్మీకి ప్రజా ప్రతినిధుల సన్మానసభకు ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఎం ఎల్ ఏ . పార్థసారథి , ఎం ఎల్ సి మధుసుదన్ నాయుడు , ఎం ఎల్ సి బి టి నాయుడు వాల్మీకి న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## యానాదులకు రాజకీయ
# ప్రాతినిధ్యం కల్పించాలి

- యానదుల సంక్షేమ సంఘం,యానాది గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం
- నెల్లూరులో జరిగే ఎస్‌టి వర్గీకరణ భేరీని విజయవంతం చేయాలి
- యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసి పెంచలయ్య
- ఎస్‌టి కమిషన్ చైర్మన్ పదవిని యానాదులకు ఇవ్వాలి
- యానదులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి







**నెల్లూరు,ఫిబ్రవరి 16,(నవభూమి)::**యానాదులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని,ఎస్ టి కమిషన్ చైర్మన్ పదవిని యానాదులకు ఇవ్వాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. నెల్లూరు నగరంలోని గిరిజన భవన్ లో యానాదుల సంక్షేమ సంఘం,యానాది గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కెసి పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్ టి వర్గీకరణ చేసి,ఇప్పటికీ అన్ని విధాలా వెనుక బడిన యానాదులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.గిరిజన తెగల్లో అధిక జనాభా కల్గిన యానాదులకు సామాజికంగా,ఆర్థికంగా, రాజకీయంగా నేటికీ వెనుకబడి ఉన్నారన్నారు. యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్ ఇస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు నాయడు హామీ ఇచ్చారని.. ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి యానాదులకు న్యాయం చేయాలన్నారు.ఎస్ టి వర్గీకరణ చేయాలని కోరుతూ ఏప్రిల్ 14వ తేదీన నెల్లూరులో ఎస్ టి వర్గీకరణ భేరిని నిర్వహిస్తున్నామన్నారు.ఈ వర్గీకరణ భేరిలో వేలాదిమంది యానాదులు పాల్గొని.. వర్గీకరణ బేరిని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు చేవూరు సుబ్బారావు, చలంచర్ల పెదబ్రహ్మయ్య,చెంబేటి ఉష,రాపూరు కృష్ణయ్య,తలపల చెంచు మల్లికార్జున,తలపల చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రలో మాజీ సైనిక సంక్షేమ సంఘాల
# నాయకులు సమావేశం

**బాపట్ల – నవభూమి :** శ్రీకాకుళం జిల్లాలో రాష్ట్ర నాయకుల పర్యటనను విజయవంతం చేసిన మాజీ సైనికులకు అందరికి రాష్ట్ర స్థాయి క్రియాశీలక నాయకులు మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ధన్యవాదాలు తెలిపారు.శ్రీకాకుళం జిల్లా మాజీ సైనిక ఫెడరేషన్ అధ్యక్షులు కటకం పూర్ణ చంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తరాంధ్ర జిల్లాల మాజీ సైనిక సంక్షేమ సంఘాల నాయకులు సమావేశంలో వన్ స్టేట్ వన్ అసోసియేషన్ రాష్ట్ర అడహక్ కమిటీ కన్వీనర్ కె.గోవిందరావు,రాజమండ్రికి చెందిన సీనియర్ మాజీ సైనికులు ప్రముఖ న్యాయవాది డాక్టర్ సూరెడ్డి శివకుమార్‌లు పాల్గొని తమ సందేశాన్ని అందించారన్నారు.సమావేశంలో పాల్గొన్న శ్రీకాకుళం జిల్లా మాజీ సైనికులతో పాటు,విజయనగరం,విశాఖపట్నం,అనకాపల్లి,పార్వతీపురం మన్యం జిల్లాల మాజీ సైనిక సంక్షేమ సంఘాల ప్రతినిధులు అందరూ మాజీ సైనికులకు మంచి చేసే విధంగా ముందుకు సాగుతున్న వన్ స్టేట్ వన్ అసోసియేషన్‌కు ముక్తకంఠంతో మద్దతు తెలిపారన్నారు. శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పూర్ణ చంద్రరావు చైర్మన్ గ్రూప్ కెప్టెన్ ఈశ్వరరావులు జిల్లా వ్యాప్తంగా మాజీ సైనికులు చేస్తున్న సేవా కార్యక్రమాలతో పాటు మాజీ సైనికులకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలు తెలిపారు.వన్ స్టేట్ వన్ అసోసియేషన్ యొక్క ముఖ్యమైన ఉద్దేశం వన్ స్టేట్ వన్ అసోసియేషన్ ద్వారా పటిష్ఠమైన రాష్ట్ర కమిటీ ఏర్పాటుకు మద్దతు తెలియజేసిన ఉత్తరాంధ్ర జిల్లాల మాజీ సైనిక సంఘాల ప్రతినిధులకు అడహక్ కమిటి కో ఆర్డినేటర్ కె.గోవిందరావు సూరెడ్డి శివకుమార్‌లకు తాండ్ర ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయనగరం నుంచి పెద్దింటి గుణాకర్,భీమిలి నుంచి గురయ్య రెడ్డి,గుడివాడ నుంచి రవిశేఖర్,చిప్పాడ నుంచి సూరిబాబు,పాలకొండ నుంచి వసంతరావు,అనకాపల్లి నుంచి అగ్గాల హనుమంతరావు,గాజువాక నుంచి కనకరాజు,విశాఖపట్నం నుంచి నర్సింగరావు,టెక్కలి నుంచి పాపారావు,పలాస నుంచి ఈళ్ల మన్మధరావు,ఆమదాలవలస నుంచి తాండ్ర జనార్ధనరావు,పొన్నాడ నుంచి ఎల్.వెంకటరావు,ఫరీద్‌పేట నుంచి అప్పన్న,కనిమెట్ట నుంచి అన్నెపు చంద్రరావు,సతీవాడ నుంచి టి.పాపారావు,తండెంవలస నుంచి రాజేంద్ర ప్రసాద్,మద్దిలపాలెం నుంచి వెంకటరమణ,ఆనందపురం నుంచి రమేష్ రెడ్డి,ఉత్తరాంధ్ర చిల్లా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అందరికీ అందుబాటులో "శ్వేత ఏస్తటిక్స్"

### అట్టహాసంగా శ్వేత ఏస్తటిక్స్ ప్రారంభం





**నెల్లూరు,ఫిబ్రవరి 16,(నవభూమి)::**నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్ ప్రాంతంలో పిచ్చిరెడ్డి కళ్యాణ మండపం వెనుక వీధిలో నూతన శ్వేత ఏస్తటిక్స్ ప్రారంభానికి శ్వేత ఏస్తటిక్స్ అధినేతలు చర్మవ్యాధుల నిపుణులు డాక్టర్ ఎస్ శ్వేత, ఊపిరితిత్తుల నిపుణులు డాక్టర్ సి ప్రేమ్ దీప్ లు పాల్గొని.. డాక్టర్ రామ్మోహన్,కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి అట్టహాసంగా శ్వేత ఏస్తటిక్స్ హాస్పిటల్ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చర్మవ్యాధుల నిపుణులు డాక్టర్ ఎస్ శ్వేత మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్లో పిచ్చిరెడ్డి కళ్యాణ మండపం వెనకాల వీధిలో పెద్దపెద్ద నగరాలకు దీటుగా అందరికీ అందుబాటులో ఉండే విధంగా నూతన శ్వేత ఏస్తటిక్స్ ఆసుపత్రిని ప్రారంభించడం జరిగిందన్నారు.అత్యాధునిక పరికరాలు అని అందుబాటులో ఉన్నాయని.. పలు రకాల చర్మ వ్యాధులతో బాధపడుతున్న వారందరికీ ప్రత్యేక చికిత్సతో వైద్యం అందించి.. వారందరూ సౌందర్యంగా కనిపించే విధంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు.చర్మ వ్యాధులతో బాధపడే వారందరూ.. ప్రత్యేక చికిత్స అందించడం జరుగుతుందని.. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ డాక్టర్లు,సిబ్బంది,తదితరులు,పాల్గొన్నారు.

## మోద కొండమ్మ అమ్మవారికి టేకుతో తయారు చేసిన ద్వార బంధాన్ని విరాళంగా అందజేసిన భక్తులు

**మాడుగుల ఫిబ్రవరి 16 నవభూమి** : మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి గ్రామానికి చెందిన భక్తులు టేకు చెట్టు తో తయారు చేసిన ద్వార బంధాన్ని విరాళంగా అందజేశారు. గ్రామానికి చెందిన కొట్ని వరాహమూర్తి (కార్పెంటర్) నాగమణి దంపతులు మరియు చలపాక నాగేశ్వరరావు ( కార్పెంటర్) నాగలక్ష్మి దంపతులు కలిసి 20 వేల రూపాయలు విలువ చేసే టేకు చెక్కతో తయారు చేసిన సరస్వతి దేవి , లక్ష్మీ దేవి , వేంకటేశ్వర స్వామి , కనక మహాలక్ష్మి , కనకదుర్గా ప్రతిమలు కలిగినటు వంటి ద్వార బంధాన్ని ఆదివారం ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు కు అందజేశారు.ఈ కార్యక్రమం లో ముమ్మిన రామనబాబు( ఎంపీటీసీ), పడాల అప్పల నాయుడు , అప్పాన నాయుడు , కలిమి గోపాల్ , పోతిన జగదీష్ , జాజిమొగ్గల చిరంజీవి , మజ్జి మహేష్ , శానపతి గణేష్ , పాల్గొన్నారు.



# నెల్లూరు నగరంలోని అన్ని పార్కులను అభివృద్ధి చేస్తాం

- ◆ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- ◆ నగరంలోని మూడు పార్కుల్లో జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన మంత్రి

**నెల్లూరు,ఫిబ్రవరి 16,(నవభూమి)::**నెల్లూరు నగరంలోని 54 డివిజన్లలో అన్ని పార్కులను పూర్తి మౌలిక వసతులు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు.నగరంలోని 5వ డివిజన్ పరిధిలో ఎస్వీఆర్ పార్కు తోపాటు,14వ డివిజన్లలో మాగుంట సుబ్బరామిరెడ్డి ఉద్యానవనంలో,16వ డివిజన్ జగదీష్ నగర్ మొదటి వీధి పార్కో జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటును ఆదివారం మంత్రి డాక్టర్ పొంగురు నారాయణ, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, స్థానిక టిడిపి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ కు స్థానిక కార్పొరేటర్లు,తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ 2014లో తను మంత్రిగా ఉన్న సమయంలో 100 పార్కుల పునరుద్ధరణకు సంకల్పించినట్లు చెప్పారు.గత ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసిందన్నారు.గత ఐదేళ్లలో పార్కులో ఆట వస్తువులు మూలాన పడ్డాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు తిరిగి వాటిని పునరుద్ధరిస్తున్నామన్నారు.30 రోజుల్లోగా జిమ్ ఎక్విప్మెంట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. మున్సిపల్ పాఠశాలల్లో క్రీడ మైదానాల ఆధునీకరణకు చర్యలు చేపట్టామన్నారు. గుంట బడిలో ఉన్న అతిపెద్ద మైదానాన్ని కోటి రూపాయలు నిధులు వెచ్చించి ఆధునికరిస్తున్నామన్నారు.కొన్ని ఆట స్థలాలలో బాస్కెట్బాల్,ఫుట్బాల్ కోర్టులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించామన్నారు. స్థానిక డివిజన్ ప్రజలు,చిన్నారులు ఆనందంగా గడిపేందుకు పార్కులు అవసరం అన్నారు. ఆ దిశగా పార్కులను పూర్తి మౌలిక వసతులతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపల్ పాఠశాలలో స్వచ్ఛభారత్ నిధులు, సి ఎస్ ఆర్ ఫండ్స్ లేదా కార్పొరేషన్ నిధులతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు.గత ప్రభుత్వం కేంద్రం అందించిన నిధులను వెనక్కి పంపిందన్నారు.165 కోట్ల హడ్కో నిధులతో సంఘం బ్యారేజీ వద్ద శుద్ధ త్రాగునీరు,నెల్లూరు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని తిరిగి పునరుద్ధరిస్తామన్నారు.నెల్లూరు నగరంలో మూడువేల వీధిలైట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు.గత ప్రభుత్వ తప్పిదాలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు





అపార అనుభవంతో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తామన్నారు.రాష్ట్ర ఆర్థికంగా బలపడాలంటే ప్రజల ఆరోగ్యంగా ఉండాలి అని అన్నారు.వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు దేశ విదేశాల్లో అధ్యయనం చేశామన్నారు. ఈనెల 25న నెల్లూరు లో ప్లాంట్ ఏర్పాటుకు టెండర్లు పిలవనున్నట్లు చెప్పారు.మొదటి విడతగా విశాఖ పట్నం గుంటూరులో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.నెల్లూరు నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు ఈ సందర్భంగా మంత్రి చెప్పారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ వైఓ నందన్,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,స్థానిక కార్పొరేటర్లు,స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయస్థానాల తీర్పులు శోచనీయం

- ◆ రోజురోజుకీ పెరుగుతున్న దళితులు మహిళలపై దాడులు అత్యాచారాలు హత్యలు
- ◆ కరవది సుబ్బారావు డిహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**బాపట్ల - నవభూమి :** దేశంలో న్యాయస్థానాల తీర్పులు సామాజిక రుగ్మతలకు అసమానతలను పెంచే విధంగా ఉన్నాయని రాజ్యాంగం ప్రాముఖ్యాన్ని విస్మరిస్తూ అణగారిన వర్గాలకు చేరాల్సిన న్యాయాన్ని దూరం చేస్తూ మనువాద విధానాన్ని నేటి పాలకులు ప్రత్యక్షంగా అమలు చేస్తున్నారని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు తెలిపారు. సీపీఐ బాపట్ల జిల్లా కార్యాలయంలో ఆదివారం దళిత హక్కుల పోరాట సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రజలకు స్వాతంత్ర అనంతరం రాజ్యాంగ స్ఫూర్తిని పూర్తిగా విస్మరించారని స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిన ఇప్పటికి దళితులు ఆదివాసీలు మహిళలుపై దాడులు అత్యాచారాలు హత్యలు జరుగుతున్నాయన్నారు. భారత న్యాయవ్యవస్థ పాలన వ్యవస్థ చట్టం పూర్తిగా ఈ వర్గాలకు దూరమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా నిలుస్తున్నాయని ఇకపై దేశవ్యాప్తంగా భారత జాతీయ దళిత హక్కుల ఉద్యమం చేపట్టే పరిస్థితి ముందు ఉందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలందరూ ఏకమై ఐక్యతతో లౌకిక ప్రజాస్వామ్య బద్ధ పరిపాలనకై రాజ్యాధికారం దిశగా పయనించే విధంగా సిద్ధం కావాలని కరవది సుబ్బారావు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ వ్యవస్థ ఏర్పాటు 76 సంవత్సరాలు అయినా కూడా దళిత గిరిజనులపై దాడులు తప్పలేదని తమిళనాడు రాష్ట్రంలో బుల్లెట్ వాహనంపై వెళుతున్న దళితుడు రెండు చేతులు నరకడం అగ్రవర్ణ కుల దురహంకారానికి నిదర్శనమన్నారు. చిత్తూరు జిల్లాలో ఆడపిల్లపై యాసిడ్ దాడి కత్తితో పొడిచి తీవ్రంగా గాయపరిచిన



అణగారిన వర్గాల ప్రజలపై వివక్షత బహిర్గంతంగా కనిపిస్తుందన్నారు. ఎస్సీఎస్టీ చట్టాలను కఠినతరం చేయటం లేదన్నారు. నలుగురిలో ఇలాంటి సంఘటనలు జరిగితేనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు వర్తిస్తుందని ఉద్యోగ పదోన్నతలకు రిజర్వేషన్లు వర్తించవని పాటించాల్సిన అవసరం లేదని రిజర్వేషన్లను ఆయా రాష్ట్రాలు అమలు చేసుకునే విధంగా ఉండాలంటూ తీర్పులు ఇవ్వడం బాధాకరమన్నారు. బాపట్ల జిల్లా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ గా పులిపాటి వీరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయ విధానాలతో ప్రజలను చిన్నాభిన్నం చేసే ఉద్దేశాలతో పాలన సాగిస్తుందని బడ్జెట్‌లో పేదలను విస్మరించిందన్నారు. ఈ కార్యక్రమంలో బికేయంయు బాపట్ల జిల్లా కార్యదర్శి జెల్ది భాగ్యశ్రీధర్ ఎన్ఎఫ్ఐ బ్ల్యు జిల్లా కన్వీనర్ జీ రత్నకుమారి డీహెచ్‌పీఎస్ నాయకులు భగవాన్ దాస్,మల్లెల ఏసోబు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు కార్డులను డౌన్లోడ్ చేసుకోండి.మండల ప్రధాన కార్యదర్శి అచ్యుత రావు



**మాడుగుల ఫిబ్రవరి 16 నవభూమి :** జనసేన పార్టీ క్రియ శీలక సభ్యత్వ నమోదు చేసుకున్నవారు సభ్యత్వ నమోదు కార్డులను డౌన్లోడ్ చేసుకోవాలని మండల జనసేన ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుత రావు అన్నారు.ఈ ఐడి కార్డులను ఎవరికి వారే వారి సెల్ ఫోన్ లో డౌన్లోడ్ చేసుకోవచ్చని చెప్పారు.ప్లే స్టోర్ లోని జనసేన అస్త్ర యాప్ ను డౌన్లోడ్ చేసుకొని , ఆ యాప్ ఓపెన్ చేసి అందులో మీ ఫోన్ నెంబర్ ఎంటర్ చేసి ,ఓ టీ పీ అందులో ఎంటర్ చేస్తే అస్త్ర యాప్ ఓపెన్ అవుతుంది అని అన్నారు.యాప్ లోకి వెళ్లి మెంబర్ షిప్ మీద నొక్కి ఎంటర్ చేసి , మీ ఫోన్ లోనే ఇన్స్యూరెన్స్ మీద నొక్కి డౌన్లోడ్ చేసుకోవాలని జనసేన కార్యకర్తలకు అచ్యుత రావు తెలిపారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటిని గెలిపించండి

## కామిశెట్టి సాయిబాబు



**బాపట్ల - నవభూమి :** ఉమ్మడి కృష్ణ-గుంటూరు జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి అభ్యర్థి బలపరిచినటువంటి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి పట్టభద్రులందరం తమ మద్దతు తెలియచేసి తమ అమూల్యమైన ఓటు ను ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి ఎదురుగా ఉన్నటువంటి ఒకటో నెంబర్ పైన ఓటు వేసి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి అఖండ మెజారిటీతో గెలిపించాలని జనసేన పార్టీ పట్టణ యువనాయకులు కామిశెట్టి సాయిబాబు అన్నారు. బాపట్ల నియోజకవర్గం శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాలతో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు

# బాపట్ల సత్తా చాటిన నోరి గోపాలకృష్ణమూర్తి

**బాపట్ల - నవభూమి :** ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులకు రూపకల్పన చేసి బాపట్ల సత్తా చాటిన సుప్రసిద్ధ ఇంజనీర్ నోరి గోపాలకృష్ణమూర్తి అని ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు అన్నారు.నోరి గోపాలకృష్ణమూర్తి 115వ జయంతి సందర్భంగా అదివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో పటేల్ నగర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాక్రానంగల్ డ్యాం,కోయిన హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ వంటి పలు ప్రాజెక్టులకు ఆయన రూపశిల్పిగా ఉన్నారన్నారు.1963లో పద్మశ్రీ,1972లో పద్మభూషణ్ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం గౌరవించిందని తెలిపారు.బాపట్లలో జన్మించి,బాపట్ల బోర్డు స్కూల్లో విద్యాభ్యాసం చేసి అంతర్జాతీయ స్థాయిలో తెలుగువారి కీర్తి పతాకాన్ని ఎగురవేశారన్నారు.ఇంటర్నేషనల్ లార్జ్ డ్యామ్స్ కాంగ్రెస్‌కు ఉపాధ్యక్షుడిగా పని చేశారన్నారు.ఇండో బాంగ్లాదేశ్ జాయింట్ రివర్ కమిషన్ ఛైర్మన్‌గా ఎన్నో ఇంజనీరింగ్ అద్భుతాలను ఆవిష్కరించి,చరితార్థులయ్యారన్నారు.నేటితరం ఆయనను ఆదర్శంగా తీసుకుని స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థ విద్యార్థులు పాల్గొన్నారు.




# అంజని గ్రాండ్యూర్‌లో పెట్టుబడి పెట్టండి.. రెండు రెట్లు ఆదాయం పొందండి

## శ్రేయ రియల్ ఎస్టేట్ సీఎండీ బాబు ఆగస్టీన్






**నెల్లూరు,ఫిబ్రవరి 16,(నవభూమి)::**నెల్లూరు రూరల్ పరిధిలోని కొండ్లపూడి - అక్కచెరువుపాడు సమీపంలో నూతనంగా వేసిన అంజని గ్రాండ్యూర్ లో పెట్టుబడి పెడితే.. రెండు రెట్లు ఆదాయం వస్తుందని శ్రేయ రియల్ ఎస్టేట్ సీఎండీ బాబు అగస్టీస్ పేర్కొన్నారు.ఆదివారం అంజనిఅంజని గ్రాండ్యూర్ లో కస్టమర్ మేళను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి ఉంటే.. మన వాల్యూ కూడా పెరుగుతుందన్నారు.గతంలో ధనవంతులు మాత్రమే రియల్ ఎస్టేట్లో పెట్టుబడి పెట్టే వారిని,ఇప్పుడు సామాన్య ప్రజలు కూడా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని పెట్టుబడులను పెడుతున్నారన్నారు.అంజని గ్రాండ్యూర్ కు అన్ని అనుమతులతో నుడా అప్రూవల్ ఉందన్నారు.ఆఫర్ కింద తూర్పు ఫేసింగ్ ప్లాట్లను అంకణం 60 వేల రూపాయలకే అందిస్తున్నామని,పడమర ఫేసింగ్ ప్లాట్ లను అంకణం 50 వేల రూపాయలకే అందిస్తున్నామన్నారు.75శాతం కెనరా బ్యాంకు లోన్ అందిస్తుందన్నారు.ఈ సందర్భంగా ప్లాట్లు బుక్ చేసుకున్న వారికి గోల్డ్ కాయిన్ ఉచితంగా అందజేశారు.ప్లాట్స్ కొనుగోలు చేసే వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రేయ ప్రతినిధులు ధనశేఖర్, నరసింహులు,వెంచర్ ఇంచార్జి పర్వీన్,ఖాజా మొహిద్దిన్,అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# నిత్యాన్నదానానికి వేమిరెడ్డి దంపతుల భారీ విరాళం

**నెల్లూరు,ఫిబ్రవరి 16,(నవభూమి)::**నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే,టిటిడి బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.సీతారామపురం మండలంలోని శ్రీఇష్ట కామేశ్వరీదేవి సమేత ఘటిక సిద్ధేశ్వరస్వామి వారి ఆలయంలో నిత్యాన్నదానానికి రూ. 5 లక్షల విరాళం అందించారు.నెల్లూరు నగరంలోని వి.పి.ఆర్ నివాసంలో ఆదివారం ఉదయం ఆలయ అర్చకులు చిన్నకాశయ్య,సుబ్బరాయుడు వేమిరెడ్డి దంపతులను శివరాత్రి ఉత్సవాలకు ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆలయంలో నిత్యాన్నదానానికి వేమిరెడ్డి దంపతులు రూ.5 లక్షల విరాళం అందజేశారు.ఏటా శివరాత్రి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు వేమిరెడ్డి దంపతులు వసతులు కల్పిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం 2017లోనే వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వి.పి.ఆర్ అమృతధార వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు.వాటర్ ప్లాంట్ ఇప్పటికీ నిరంతరాయంగా పనిచేస్తోంది. ఈ సందర్భంగా వేమిరెడ్డి సహాయంపై అర్చకులు హర్షం వ్యక్తం చేశారు.భక్తులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని వేమిరెడ్డి దంపతులు సూచించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు,వి.వి.ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి శంకర్,ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.



# డిహెచ్‌పీఎస్ జిల్లా కన్వీనర్‌గా పులిపాటి వీరయ్య



**బాపట్ల - నవభూమి :** దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్‌గా పులిపాటి వీరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సిపిఐ బాపట్ల జిల్లా కార్యాలయంలో ఆదివారం దళిత హక్కుల పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు హాజరయ్యారు.ఈ సమావేశంలో కార్యకర్తలు వీరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ తీర్మానించారు. జిల్లాలో దళితులకు జరుగుతున్న అన్యాయాలపై పోరాటాలు చేసి బాధితులు పక్షాన నిలబడాలని కరవది సుబ్బారావు వీరయ్యకు సూచించారు. జిల్లాలో నగరం మండలంతో పలు ప్రాంతాల్లో దళితులపై జరిగిన అన్యాయాలపై పోరాటం చేసేందుకు డిహెచ్‌పీఎస్ ముందు ఉంటుందని తెలిపారు.తుక్కుల పోరాట సమితి మార్చి 4వ తారీఖున దళిత హక్కుల పోరాట సమితి బాపట్ల జిల్లా ప్రథమ మహాసభ జరుగుతుందని నూతనంగా ఎన్నికైన కన్వీనర్ పులిపాటి వీరయ్య తెలిపారు.

# వేగేశన పౌండేషన్ వైద్యశిబిరానికి విశేష స్పందన



**బాపట్ల -నవభూమి :** బాపట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం పక్కన ఉన్న టౌన్ హాల్ ఆదివారం వేగేశన ఫౌండేషన్ శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని, బాపట్ల జిల్లా ఆంధత్వ నివారణ సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి శిబిరానికి విశేష స్పందన వచ్చింది. నియోజకవర్గ వ్యాప్తంగా హాజరైన వారికి డాక్టర్.మారియా ఫారుకీ,డాక్టర్.అనూషా,పేరా వైద్యసేవలు నిర్వహించి మందులు అందజేశారు. తొలుత బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు తనయుడు వేగేశన రాకేష్ వర్మ రిబ్బన్ కట్ చేసి వైద్యశిబిరాన్ని ప్రారంభించారు.

# డీజిల్ పంచాయితీపై కలెక్టర్ సీరియస్

**విశాఖపట్నం, (నవభూమి):** జీవీఎంసీ వాహనాలకు డీజిల్, పెట్రోల్ సరఫరాకు సంబంధించి మూడు విభాగాల మధ్య నడుస్తున్న వివాదంపై ఇన్‌చార్జి కమిషనర్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ సీరియస్ అయినట్టు తెలిసింది. డీజిల్ సరఫరా లేకపోవడంతో దోమల నియంత్రణకు ఫాగింగ్, జోన్-2 పరిధిలో చెత్త తరలింపు వాహనాలు నిలిచిపోయిన విషయం తెలిసిందే. అందుకు ఆయా విభాగాల అధికారుల మధ్య నెలకొన్న సమన్వయ లోపమే కారణమంటూ ఈనెల 14న 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమవ్వడంతో కలెక్టర్ స్పందించారు. మెకానికల్, ప్రజారోగ్యం, ఆడిట్ విభాగాల అధికారులను శుక్రవారం తన ఛాంబర్‌కు పిలిపించారు. ఫాగింగ్‌తోపాటు జోన్-2 పరిధిలో చెత్త తరలింపు వాహనాలు నిలిచిపోవడానికి గల కారణాలను ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఐ.నరేష్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. బకాయిలు చెల్లించేంత వరకూ డీజిల్, పెట్రోల్ సరఫరా చేయడానికి ఆథరైజ్డ్ బంకు యజమాని నిరాకరిస్తున్నారని, అందుకే ఫాగింగ్‌తోపాటు జోన్-2 పరిధిలోని చెత్త తరలింపు వాహనాలను నిలిపేయాల్సి వచ్చిందని ఆయన వివరణ ఇచ్చారు. బంకుకు బిల్లు బకాయిలు ఎందుకు చెల్లించలేదని చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్‌ను జిల్లాకలెక్టర్ ప్రశ్నించారు. తనకు పూర్తి వివరాలతో బిల్లు పంపించలేదని, కొన్ని అభ్యంతరాలు ఉండడంతో వాటిని పరిష్కరించాలని మెకానికల్ విభాగం అధికారులకు సూచించినా, ఇంతవరకూ స్పందించలేదని ఆయన చెప్పారు.